Publication: Praja Shakti Date: Sunday, 21st December, 2014

Edition: Visakhapatnam

# హ్యాపి ఇండియాలో ప్రాజెక్టుల ప్రదర్శన

ప్రజాశక్తి-సీతమ్మధార

ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ 'హ్యాపి ఇండియా' రెండో దశలో భాగంగా విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. శనివారం సీతమ్మధార ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రష్ట్‌జోన్ బిజినెస్ యూటిన్ హెడ్ వెంకటరంగయ్య మాట్లాడుతూ, విద్య, ఆరోగ్యం, రక్షణ, ఆర్థిక అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలు పంచుకోవాలని హ్యాపి ఇండియా ఇచ్చిన పిలుపునకు విశేష స్పందన లభించిందని తెలిపారు. మార్పునకు మేము సైతం అంటూ వివిధ పాఠశాలల విద్యార్థులు రావడం ఆనందాయకమన్నారు. వివిధ పాఠశాలల్లోని 75 టీమ్‌లు హాజరయ్యాయి. ఆయా టీమ్‌లు న్యాయ నిర్ణేతల ముందు తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఎంపికైన 25 ప్రాజెక్టులను డిసెంబర్ 22న ప్రకటిస్తామని తెలిపారు. డిసెంబర్ 23న ప్రాజెక్టు అమలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఆంధ్రాబ్యాంక్) లలిత ప్రసాద్ జ్యోతిప్రజ్వలన చేశారు. న్యాయ నిర్ణేతలుగా ఆంధ్రాబ్యాంక్ (ఎజిఎం)లో కమలాకర్‌రావు, రవిరామ్, బుల్లయ్య కాలేజీ ప్రొఫెసర్ మాలతి, స్వర్ణలత వ్యవహరిస్తున్నారని తెలిపారు.

A Joint Venture of
Bank of Baroda Legal & General Andhra Bank